# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఫిబ్రవరి 18, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

2లో

## జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతం

# ఇంత అవినీతి ఎక్కడాలేదు

- వందేళ్లు నిలవాల్సిన మేడిగడ్డ బ్యారేజీ మూడేళ్లకే కుంగింది
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కాగ్, ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటాం
- మేడిగడ్డ బ్యారేజీని రూ.1,800 కోట్లతో
- ప్రారంభించి రూ.4,500 కోట్లకు అంచనాలు పెంచారు
- డిజైన్లు, నిర్వహణ, పర్యవేక్షణ లోపాలతోనే బ్యారేజీ కుంగిపోయింది
- అన్నారం బ్యారేజీకి బుంగ పడి భారీగా నీళ్లు లీక్ అవుతున్నాయి
- ఇలాంటి బ్యారేజీలు కట్టినవారు ప్రజలను క్షమాపణ కోరాలి
- సాగునీటి రంగంపై శాసనసభలో శ్వేతపత్రం సమర్పించిన మంత్రి

2లో

## ప్రభుత్వానిది వైట్ పేపర్ కాదు.. ఫాల్స్‌పేపర్: హరీశ్

హైదరాబాద్, వార్తమిర్రర్: రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి కేఆర్ఎంబీకి అప్పగించబోని బీఆర్ఎస్ చెప్పిం చిందని, ఇది బీఆర్ఎస్ పార్టీ విజయమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీ సమా వేశాలు ముగిసిన అనంతరం మీడియా పాయిం ట్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. తాము గొంతు విప్పాకే అసెంబ్లీలో కేఆర్ఎంబీపై ప్రభుత్వం తీర్మా నం చేసిందని చెప్పారు. 'ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వ వైఖరిపై నిలదీశాం. ప్రతి పక్షం మీద దాడి చేసే ప్రయత్నం ప్రభుత్వం చేసిం ది. వారి ప్రెజెంటేషన్‌లన్నీ తప్పుల తడకలుగా ఉన్నాయి. మేము కూడా ఫ్యాక్ట్ షీట్ విడుదల చేస్తున్నం. మీడియా ప్రచారం చేయాలి. వాస్తవాలు తెలియజేయాలి.మీరు చెప్పింది తప్పు అని ప్రొటెస్ట్ చెప్తామంటే వినడం లేదు. కాగ్ పనికి రాదు అని మేము అనలేదు. మాజీ ప్రధాని మీ మన్మోహన్ సింగ్ గారే కాగ్ నివేదిక తప్పుల తడక అన్నారు. గతంలో? సీఎంలుగా పనిచేసిన వైఎస్‌రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి కాగ్‌ను తప్పుపట్టారు. ఇదే కాగ్ మమ్మల్ని ఎన్నో సార్లు మెచ్చుకున్నది. ప్రాణహిత టెండర్లు కూడా వేయకుండా పనులు ప్రారంభించారని కాగ్ మిమ్మల్ని తిట్టింది. ప్రభుత్వం పెట్టింది వైట్ పేపర్ కాదు ఫాల్స్ పేపర్. నాలుగు ఎంపీ సీట్ల కోసం చిన్న పొరపాట్లను

# రాష్ట్రానికి చెదలు పట్టించింది మీరే!

**అసెంబ్లీలో కేసీఆర్, హరీశ్‌లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్**

**తుమ్మిడిహెట్టి వద్దే 'ప్రాణహిత-చేవెళ్ల'కట్టాలని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ చెప్పింది**

**ముంపుపై మహారాష్ట్ర సీఎంను ఒప్పించాలని సూచించింది**

**మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు అవాంఛనీయమని తేల్చి చెప్పింది**

**ప్రాజెక్టుల శ్వేతపత్రంపై చర్చలో తీవ్ర విమర్శలు చేసిన ముఖ్యమంత్రి**

హైదరాబాద్, వార్తమిర్రర్:కాళేశ్వరం ప్రాజెక్టు వరప్రదాయిని కాదని, అది తెలంగాణకు ఒక కళంకంగా మిగిలిపోయిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాని ంచారు. తెలంగాణ సమాజం సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్, హరీశ్ కలసి తెలంగాణకు చెదలు పట్టించారని, వారు ఎంత ద్రోహం చేశారో ప్రజలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు నిర్మించాలని కేసీఆర్ పుర్రెలోనే పురుగులా పుట్టిందని, ఆయనే ఇంజనీర్లకు సలహా ఇచ్చారని విమ ర్శించారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు అవాంఛనీయమని, తుమ్మిడిహెట్టి దగ్గర కట్టాలని ఐదుగురు సభ్యుల రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ చెప్పినా పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. ఖజానాను కొల్లగొట్టడానికే దుర్మార్గానికి తెగబడ్డారని ఆరోపించారు. శనివారం ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రాన్ని శాసనసభలో ప్రవేశపెట్టింది. దీనిపై జరిగిన చర్చలో హరీశ్‌రావు మాట్లాడుతున్న సమయంలో.. సీఎం రేవంత్ జోక్యం చేసుకుని మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే..

"ఉమ్మడి రాష్ట్రంలో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించింది. నాడు ప్రాణహిత నది మీద తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే 1,850 ఎకరాల పట్టా భూమి మునుగుతుందని, గ్రామాలేవీ ముంపునకు గురికావని తేల్చారు. అదే 150 మీటర్ల ఎత్తుతోనే కడితే 1,250 ఎకరాలు మాత్రమే ముంపునకు గురవుతాయని గుర్తించారు. ప్రాణహిత-చేవెళ్లకు అడ్డంకులను తొలగించేందుకు నాటి మహారాష్ట్ర సీఎంతో, ఉమ్మడి ఏపీ సీఎం చర్చించారు. 2012లో స్టాండింగ్, కో-ఆర్డినేషన్ కమిటీలు వేశారు.

### మేడిగడ్డ నిరుపయోగమని చెప్పినా..

తెలంగాణ వచ్చాక అప్పటి సీఎం కేసీఆర్, సాగునీటిశాఖ మంత్రి హరీశ్‌రావు.. గోదావరి ప్రాజెక్టులపై రిటైర్డ్ ఇంజనీర్ బి.అనంతరామ్ నేతృత్వంలో ఐదుగురు ఇంజనీర్లతో కమిటీ వేశారు. ఆ కమిటీ 14 పేజీలతో నివేదిక ఇచ్చింది. అప్పటికే శంకుస్థాపన కూడా చేసిన ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తుతో కాకపోతే 150 మీటర్ల ఎత్తుతోనైనా నిర్మించాలని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు అవాంఛనీయమని తేల్చి చెప్పింది. అయినా మేడిగడ్డ దగ్గరే ప్రాజెక్టు నిర్మించాలని కేసీఆర్ నిర్ణయించారు. మరోవైపు మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు చేపట్టడం సరికాదంటూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇచ్చిన నివేదిక ఆధారంగా 2015 సెప్టెంబర్‌లో 'సాక్షి' ఒక కథనాన్ని కూడా ప్రచురించింది.

### సభలో క్షమాపణలు చెప్పాలి

కేసీఆర్, హరీశ్ కలసి ఇంజనీర్ల కమిటీ నివేదికను తొక్కిపెట్టి.. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు చేపట్టారు. రూ.38వేలకోట్ల నుంచి రూ. 1.47 లక్షల కోట్లకు అంచనాలను పెంచేశారు. తెలంగాణ ఖజానాను కొల్లగొట్టేందుకు ఇంత దుర్మార్గానికి

## అంచనాలు పెంచి అవినీతి

### బీఆర్ఎస్‌పై భట్టి విమర్శలు

హైదరాబాద్, వార్తమిర్రర్: సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. శనివారం అసెం బ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం ప్రవేశపెట్టిన సం దర్భంగా జరిగిన చర్చలో మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రసం గానికి అడ్డు వచ్చిన భట్టి, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌ల అంచనాలు పెంచారని చెప్పారు. కాళేశ్వరంలో మేడిగడ్డ ప్రాజెక్టు నిట్టనిలువునా చీలిపోవడానికి గత పాలకులే కారణమని, అన్నారం, సుందిళ్ల కూడా అవే పరిస్థితుల్లో ఉన్నాయన్నా రు. 15.5 లక్షల ఎకరాలకు నీరందించేందుకు ఉద్దేశించిన ప్రాణ హిత-చేవెళ్ల ప్రాజెక్టును రూ.38 వేల కోట్లతో చేపట్టాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయిస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.47 లక్షల కోట్లకు పెంచిందని విమర్శించారు. రూ.38 వేల కోట్లలో రూ.10 వేల కోట్లు వివిధ పను ల కోసం ఖర్చు చేయగా, మరో రూ.28 వేల కోట్లతో పూర్తి కావలసిన ప్రాజెక్టు బీఆర్ఎస్ అవినీతితో వ్యయం

## గుల్జార్, రామభద్రలకు జ్ఞానపీఠ్

న్యూఢిల్లీ వార్తమిర్రర్: : ప్రముఖ ఉర్దూ కవి గుల్జార్, సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య ప్రతిష్ఠాత్మక 58వ జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ విషయం వెల్లడించింది. 2023వ సంవత్సరానికి గాను ఈ ఇద్దరు ప్రముఖులకు అవార్డు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలియజేసింది. 2022వ సంత్సరానికి గాను గోవా రచయిత దామోదర్ మౌజోకు జ్ఞానపీఠ్ లభించింది. ప్రసిద్ధ బాలీవుడ్ సినీ రచయిత, ఉర్దూ కవి సంపూరణ్ సింగ్ కాల్రా అలియాస్ గుల్జార్(89)ను ఇప్పటికే ఎన్నో పురస్కారాలు వరించాయి. 2002లో సాహిత్య అకాడమీ అవార్డు

2లో

## 'కమలం' చెంతకు కమల్‌నాథ్?

**కుమారుడు సైతం పార్టీ మారొచ్చంటూ పుకార్లు కొట్టిపారేసిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి**

# అంగరంగ వైభవంగా రామలింగేశ్వరుడి కల్యాణ మహోత్సవం

## కల్యాణం కమనీయం శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు ఆలయ పరిసరాలు

## పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం - పుష్ప దంపతులు



నార్కెట్‌పల్లి వార్తా మిర్రర్ :నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను అర్చక బృందం వేద మంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు, గౌరవ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు..తెల్లవారుజామున గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి సమర్పించారు ..స్వామివారి కల్యాణం వేడుకను జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు తిలకించారు గుట్ట పై జనసంద్రంగా మారిందిఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# గట్టుప్పల్ లో మార్కొండేయ జాతర ఉత్సవాలు ఒకవైపు అయితే అర్బెట్, పేకాట జూదలు ఒకవైపు

## పట్టించుకోని పోలీస్ సిబ్బంది అందరి కనుసన్నలోనే జరుగుతున్నాయని ప్రజలు మహిళలు మోరపెట్టుకుంటున్నారు

గట్టుప్పల్ వార్తమిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 17:గట్టుప్పల్ లో శ్రీ మార్కొండేయ జాతర అంగరంగ వైభావంగా ఊరు ప్రజలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు, కానీ ఒకవైపు జాతర ఉంటే ఇంకో వైపు జూదలు మొదలు పెట్టారు యేదేచ్ఛగా గుడి ముందు గుడి పరిసర ప్రాంతాల్లో అర్బెట్ పేకాట ఇంకా చాలా రకాల జూదలు ఆడుతున్నారు, వారిని ఎవరు పట్టించుకోవడం లేదు, ప్రజలను అట మత్తులోకి దించి జేబు నింపుకుంటున్నారు, చిన్న చిన్న పిల్లలను ఈ అట మత్తులోకి దించి ఆగం చేస్తున్నారని పిల్లలు ఇంట్లో డబ్బులు ఇవ్వకపోతే చనిపోతా అని బెదిరించి డబ్బులు లాక్కొని వెళ్లి జూదం ఆడుతున్నారని వాళ్ళ తల్లి తండ్రులు మోరపెట్టుకుంటున్నారు, పోలీస్ స్టేషన్ ఊర్లో ఉన్న కానీ పోలీస్ లు ఈ జూదల వైపు కన్నెత్తి చూడటం లేదని ఇప్పటికె మద్యానికి బనిసై ఒక వైపు ఇంట్లో సంసారాలు ఆగమైతుంటే ఇంకోవైపు ఇలా జూదలు అడిపించి కుటుంబలే నాశనం అవుతున్నాయని ఇప్పటికైనా గుడి దగ్గర కానీ ఊర్లో కానీ ఇలాంటి ఆటలు ఆడనివ్వకుండా పోలీసులు గుడి పాలకవర్గం చూడాలని గ్రామ ప్రజలు మహిళలు మోరపెట్టుకుంటున్నారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితను ను కలిసిన ఎంపిడిఓలు

మహేశ్వరం వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : మహేశ్వరం, కందుకూరు మండలాల నూతన ఎంపీడీఓ లుగా నియమితులు అయిన శైలజ,సరిత మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని శనివారం నాడు శ్రీనగర్ కాలనిలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## శంకర్‌పల్లి మునిసిపల్ కమిషనర్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 17: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మున్సిపల్ నూతన కమిషనర్ ను శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొనింటి శశికాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ కు ప్రెసిడెంట్ శశికాంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ పరిధిలో ఉన్న 15 వార్డులలో సమస్యలను తీర్చాలని ప్రెసిడెంట్ శశికాంత్ కమీషనర్ ను కోరారు. అందుకుగాను కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రెసిడెంట్ శశికాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కాశెట్టి మోహన్, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, హుసేన్, మల్లేశం, అజాస్, శ్రీధర్, నర్సింలు, రాజు గౌడ్, శ్రీనాథ్ గౌడ్, యాదవరెడ్డి ఉన్నారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మోడల్ స్కూల్ విద్యార్థికి ప్రథమ స్థానం"

మహేశ్వరం వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : మహేశ్వర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి" వారి ఆదేశానుసారం మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మోడల్ స్కూల్ విద్యార్థి జే.సింధు ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఏ.పల్లవికి ద్వితీయ స్థానం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావిరాల విద్యార్థి జి.త్రినేత్ర తృతీయ స్థానం సాధించారు. ముగ్గురు విద్యార్థులు వచ్చేవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్ నగర్ లో నిర్వహించు జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టుకు ఎంపికయింది. విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనంజయ్ మరియు ఉపాధ్యాయులు అభినందించి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు

## మహిళలు రాజకీయ రంగంలో శక్తివంతంగా ఎదగాలి: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 17: (వార్త మిర్రర్ న్యూస్): మహిళలు రాజకీయ రంగంలో శక్తివంతంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు జయమ్మ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు ముత్యాల పుష్పను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ మహిళలు మహారాణులు కావాలని, అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. రాజకీయాల్లో అద్భుతాలు సృష్టించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షులు పామేన జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు.

## కోతులాపురం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలోలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...

సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని కోతులాపురం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పొట్ట నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం చిరంజీవి, సిహెచ్ రమేష్, పి జంగయ్య, పి నాగరాజు పి లింగస్వామి సిహెచ్ మహేష్, పి మహేష్, జి పురుషోత్తం, వీ రాజు, ఈ నరసింహ, జి నరేష్, పి నరేష్, సిహెచ్ మధు, పి బిక్షపతి, పి పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## కంబాలపల్లి రాములు మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 17చింతపల్లి మండలం హారిజనాపురం గ్రామానికి చెందిన కంబాలపల్లి రాములు మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హారిజనపురం గ్రామంలో రాములు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు రామకృష్ణను ఆయన పరామర్శించారు. ఆయన వెంట చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నట్ప గిరిధర్,మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,యస్సి సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత అక్రం యాదవ్,దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహాన్,ఆరెకంటి రాధాకృష్ణ,బిచ్యనాయక్,దర్శనం సైదులు,జక్కుల వెంకటయ్య,తంగెళ్ల శ్రీనివాస్,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## కుర్మేడు నవోదయ మోడల్ స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### విద్యార్థి,విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి

చింతపల్లి, వార్తామిర్రర్ ఫిబ్రవరి 17విద్యార్థిని,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్ నవోదయ మోడల్ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం వేసే ప్రతి అడుగు మన పిల్లలకు మార్గదర్శకం కావాలి మనం చేసే ప్రతి పని వారిని చక్కని సమాజం దిశగా నడిపించాలని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి అని ఆయన అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్థాయని రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. బాగా చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు అయిన విద్యార్థులకు బహుమతులు కంకణాల వెంకట్ రెడ్డి అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు ఎం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు వంశీ,పండు, సంధ్య, నదియా, కావ్య,గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సిహ్మ, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

అడ్డగూడూరు ఫిబ్రవరి 17( వార్త మిర్రర్ న్యూస్) ద

అడ్డగూడూరు మండలం చిన్నపాడిశాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సభ్యురాలు చుక్క యాకమ్మ ఇటీవల ఆర్టీసీ బస్ బోల్తా పడి మృతి చెందింది ఆమెకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును భర్త పాపయ్యకుకు హైదరాబాద్‌లో తెలంగాణ భవన్ లో కేసిఆర్ జన్మదిన సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ అంజయ్య, నాయకులు ఓర్సు పురుషోత్తం, కిరణ్, అర్జున్, రాములు, సోమన్న, అంజయ్య, పాపయ్య, నరేందర్, ఉప్పలయ్యా పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పెద ప్రజలకు అందుబటులో ఉంటా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు స్వామి

సంస్థాన్ నారాయణపూర్ వార్త మిర్రర్ : ఫిబ్రవరి 17నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం శ్రీరామోజీ ప్రబు తల్లి శ్రీరామోజీ అనసూయ ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన వారి దశదిన కర్మ కార్యక్రమానికి 100%ఎస్త్ర% బియ్యం సహాయం చేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు నలపరాజు స్వామి వారితో పాటు కార్యక్రమంలో సర్పంచ్ కట్టెల బిక్షపతి. బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమాళ్ల జంగయ్య గౌడ్ , గణేష్ స్వామి శేఖర్. శ్రీను.ముకేష్ సురేష్ ,నరేందర్ , వినయ్ , తదితులున్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ వార్త మిర్రర్ : ఫిబ్రవరి 17 తెలంగాణ స్వాప్నికుడు స్వరాష్ట్ర సాధకుడు సుపరిపాలకుడు బి అర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 71 వ జన్మదిన పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం గ్రామశాఖ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య పాల్గొని కేకు కట్ చేసి కేసిఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,లారీ భిక్షం మాట్లాడుతూ కేసిఆర్ నేడు 70 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని మండల,గ్రామ ప్రజానీకం తరుపున హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ ,నాయకులు వడ్డేపెల్లి రాములు,పాలకుర్ల సతీష్ గౌడ్, పార్టీ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు చింతకింది ఉషా,సీనియార్ నాయకులు రాచకొండ గిరి,కొప్పు సత్యనారాయణ,ఎడ్ల సత్తయ్య ,ఉప్పల శ్రీను,అంజయ్య,ఏరోళ్ల వసంత,మెగవాత్ నర్సిహ్మ నాయక్ ,బాలకృష్ణ ,నాయకులు,కార్యకర్తలు పాల్లొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని వసతులను వివరించాలి

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 17:పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అందిస్తున్న వసతులను తెలియజెప్పాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బి.నారాయణ అధ్యాపకులకు సూచించారు జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అడ్మిషన్ల ప్రచారం కోసం రూపొందించిన వాల్ పోస్టర్లను నోడల్ అధికారి శనివారం ఆవిష్కరించారు ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ప్రవేశాలను కల్పించడంతోపాటు ఉపకార వేతనాలను అందిస్తున్నామని అన్నారు గత విద్యా సంవత్సర ఫలితాల్లో కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి ర్యాంకులు రావడం అభినందనీయమని ఈ ఏడాది ఫలితాల్లో కూడా వాటిని పునరావృతం చేయాలని పేర్కొన్నారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సుద్ లెక్చరర్లు సమీనా తిరుపతిరెడ్డి లైబ్రేరియన్ సంపత్ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## జులో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించిన టీఆర్ఎస్వి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 17... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బీఆర్ఎస్వి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వచ్చి కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటి వ్యాసరచన పోటీలు విజేతలైన వ్యక్తులకు గెల్లు శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. అనంతరం గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని ఆకాంక్షించారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలో టిఆర్ఎస్వి నాయకులు హాస్పిటల్లో పండ్లు పంపించడం, రక్తదాన శిబిరాలు చేయడం, మొక్కలు నాటడం నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత పది సంవత్సరాలు కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో ఐటీ కంపెనీలు వచ్చాయన్నారు. రాష్ట్రం ఎంతో డెవలప్ అయింది అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందు నిలబెట్టిన సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం తిరోగమనం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఐటీ కంపెనీలు కర్ణాటక కేరళ మహారాష్ట్ర రాష్ట్రాలకు వెళ్లిపోవడం జరుగుతుందని తెలిపారు.అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ కి అతి త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో కడారి స్వామి, జంగం అవినాష్ , వెల్పుకొండ వెంకటేష్, హరిబాబు చటారి దశరథ్, ,మేకల రవి జంగయ్య .మదు,కాటం శివ,ప్రశాంత్ ,బొల్లు నాగరాజు, రమేష్ గౌడ్,మిథున్, నాగేందర్ రావు రామకృష్ణ ,అవినాష్,షఫీ సైదులు, విజేందర్ .శ్రీను సురేష్ పవార్,నాగేందర్, పవన్ జలంధర్ ,స్వరాజ్ , ప్రవీణ్ అక్షయ్, రాజేందర్, వినయ్ నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## బి అర్ ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ బి అర్ ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకులకు తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా గా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని కొనియాడారు కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర పథాన తెలంగాణ నిలిచిందని అన్నారు దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని పట్టణాలు అభివృద్ధి సాదించాయని అన్నారు కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు

## ఈనెల 22 న విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ వార్త మిర్రర్: ఫిబ్రవరి 17భారతీయ జనతా పార్టీ విజయసంకల్పయాత్ర ను విజయవంతం చేయాలని నారాయణపురం మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క విజయ సంకల్ప యాత్రను మునుగోడు నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజలంతా పాల్గొని మరొక్కసారి నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడాలని యొక్క యాత్రను ఈనెల 22.02.2024 రోజున విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి సూర్యపల్లి శివాజీ భాస్కర్ నరసింహ వంగరి రఘు దాసోజు వెంకటాచారి అత్కురి రాములు జక్కర్తి బిక్షం నందగిరి జగత్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి అత్కురి గిరి కుకుడాల మహేందర్ రెడ్డి బండమీది కిరణ్ వెలిజాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెల్లమల్ల కృష్ణారెడ్డి రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం యువజన కాంగ్రెస్ నాయకులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికాంగ్రెస్ పార్టీలోకి చల్ల మల్ల కృష్ణారెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం రెట్టింపు అయిందని అన్నారు యువజన కాంగ్రెస్ నాయకులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్ కార్యకర్తలకు వెన్నంటి ఉండే నాయకుడు చల్ల మల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్తామని పార్టీ కార్యక్రమాలకు ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు యువజన కాంగ్రెస్ నాయకులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్

## తహసీల్దార్ కి సీనియర్ సిటిజన్స్ సన్మానం

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 17( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిలానారాయణపూర్ మండలొసీనియర్ సిటిజన్ వృద్దుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణపుర్ మండలం తహశీల్దార్ ని ఘనంగా సన్మానించారు...అనంతరం వృద్దులకు సంబంధించిన డైరీ ని అందజేశారు..ఈ కార్యక్రమంలో మండల సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు ముత్యల చంద్రయ్య, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఖురేషి, కమిటీ సభ్యులు విడం జనార్ధన్, పోలోజు నరసింహ చారి, మైలారం లచ్చయ్య, బద్దుల సోమయ్య, ఎర్రోళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## దాచారం గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలుబీ

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 17మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో పోరాటాల తెలంగాణ గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు, స్వరాష్ట్రం సాధించిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ అధినేత, జన్మదిన వేడుకలు దాచారం గ్రామ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పలువురికి పండ్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో దాచారం గ్రామ సర్పంచ్ అందెం రజిత రాజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వస్తాథ్ శ్రీరాముల నరేష్ పొట్టే పాక మహేష్ దొంతరబోయిన రాజు భీమనబోయిన కొమురయ్య ఆకుల ఐలయ్య ననుబోతు నరేందర్ రవితేజ ఉండాటి రాజు లవకుశ .బుంగ సైదులు కిష్టయ్య సూరారం రాజు ముక్కాముల మహేష్ బట్ట మేకల ఐలయ్య బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

## స్నేహితుని కుటుంబానికి అండగా 95-96 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రబృందం

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 17, వార్త మిర్రర్:నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని స్నేహితులు%డ% మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సహకారంతో 95-96 ఎస్ ఎస్ సి మిత్ర బృందం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అజార్, పెద్దగోని వెంకటేష్ గౌడ్, జక్కిడి సుదర్శన్ రెడ్డి , ఏపూరి సతీష్, పాక సతీష్, మందుగుల శీను, ఇరుకుల్ల మధు, బాలగోని బాలరాజు, చిలువేరు బాలరాజు, పోలోజు మధు, చిలువేరు జంగయ్య పాల్గొన్నారు

## ఘనంగా మన్సురాబాద్ద బచ్పన్ అకాడమిక్ హైట్స్ వార్షికోత్సవం వేడుకలు

ఎల్బీనగర్ 17 ఫిబ్రవరిమన్సురాబాద్ బచ్పన్ అకాడమిక్ హైట్స్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ బచ్పన్ అకాడమిక్స్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్ రెడ్డి, కె. రూపా రెడ్డి, రీజినల్ ఆపరేషన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కె. కౌశిక్ రెడ్డి. ఆపరేషన్ అండ్ మార్కెటింగ్ కంట్రీ హెడ్ (రీజినల్ ఆఫీస్ ఢిల్లీ) గిరీష్ మక్వన హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అబ్బురపరిచాయి. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతిక కార్యక్రమాలు వారిలో ఉత్సాహంతో పాటు మనోవికాసాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. చదువుతోపాటు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి దీటుగా విద్యార్థులు తమ పాఠవాలు అభివృద్ధి చేసు కోవాలని అన్నారు. కార్యక్రమంలో మనసురాబాద్ బచ్పన్ అకాడమిక్ హైట్స్ కో- ఆర్డినేటర్ నాగలక్ష్మి, బచ్పన్ అకాడమీ హైట్స్ అడ్మిన్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

ఆమనగల్ వార్త మిర్రర్ కల్వకుర్తి నియోజకవర్గం వెల్జాల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ.సిఎల్. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, రాష్ట్రాన్ని 10 ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన ,బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు వెల్జాల్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావ్ 70వ జన్మదిన శుభాకాంక్షలు. ఆరోగ్యం గ్గా నిండునూరేళ్ళు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,రైతు సంఘం అధ్యక్షుడు. నరేందర్ గౌడ్,గ్రామ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్ నాయకులు యాదయ్య, విజయ్ కుమార్ ,శ్రీరామ్ ,శ్రీను, జంగయ్య, రమేష్ యాదవ్,మోహన్ లాల్,సుధాకర్,గోవర్ధన్ గౌడ్, శ్రీశైలం యాదవ్, వెంకటయ్య,గోద ఆంజనేయులు,అవినాష్ గౌడ్,శ్రీశైలం,విజయ్ యాదవ్, రాజు, జగన్, లింగం,రవి,వినోద్ ,కృష్ణయ్య,సాయి ,కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తార్నాకలో ఘనంగా ప్రారంభమైన ఆల్ ఇండియా క్యాథలిక్ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశాలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్.... ఫిబ్రవరి 17 దేశంలో కొంత కాలంగా క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆల్ ఇండియా క్యాథలిక్ యూనియన్ వర్కింగ్ కమిటి జాతీయ అధ్యక్షుడు ఇలియాజ్ ఆర్ వాజ్, ఉపాధ్యక్షుడు ఎ. చెన్నప్పన్, కార్యదర్శి రాఫెల్ డిసౌజా, రెవ. ఇమాన్యూయల్ ఆవేదన వ్యక్తం చేశారు. తార్నాకలోని సత్యోదయం రిట్రీట్ సెంటలో శనివారం ఆల్ ఇండియా క్యాథలిక్ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశాలు ఘనంగా ప్రారంభమాయ్యాయి. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో చురుకుగా ఉన్న కొన్ని విద్రోహ శక్తులు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో నెలకొని ఉన్న శాంతికి భంగం కల్గించేందుకు వారు ప్రయత్నిస్తున్నారని దుయ్యపట్టారు. కొన్ని సందర్భల్లో క్రిస్టియన్ మత గురువులు, సిస్టర్లను వేధిస్తున్నారని వాపోయారు. క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా గుర్తించిన తమ యూనియన్ దేశంలోని 16 మిలియన్ల క్యాథలిక్లకు ప్రాతినిద్యం వహిస్తోందని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమవేశాల్లో వివిధ అంశాలను చర్చించినట్లు వెల్లడించారు. క్యాథలిక్ లీడర్లకు మీడియేషన్, ఆర్బిట్రేషన్ రికాన్సిలేషన్ పై శిక్షణ సైతం అందజేయనున్నట్లు చెప్పారు. క్యాథలిక్స్ లో అత్యుత్తమమైన మధ్యవర్తులను రూపొందించే లక్ష్యంతో ఈ శిక్షణను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మెల్విన్, కార్యదర్శి జేమ్స్ సిల్వస్టర్, సభ్యులు ఫేబియన్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డిని సన్మానించిన గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి

ఎల్బీనగర్ 17 ఫిబ్రవరివనస్థలిపురం నూతన ఏసిపి (అసిస్టెంట్ కమీష్ నర్ ఆఫ్ పోలీస్) గా పదవి బాధ్యతలు స్వీకరించిన పల్లె కాశీరెడ్డి ని వనస్థలిపురం ఏసిపి కార్యాలయంలో శనివారం గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి రెడ్డి భుజంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలుపుతూ పూలే బోకెను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన తనకు ఈ ప్రాంత ప్రజలతో పాటు సమస్యల పట్ల కూడా అవగాహన ఉందని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని కాశిరెడ్డి తెలిపారు. శాంతియుత వాతావరణం కోసం పోలీసులకు, రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు , కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థల నాయకులు సహకరించాలని కోరారు. భుజంగారెడ్డితోపాటు కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి ఆధ్వర్యంలో 2 లక్షల చెక్కు పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17రాయికల్ మండల్ రామాజీపేట గ్రామానికి చెందిన బండి రాధ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులైన బండి శ్రీనివాస్ కి ప్రధానమంత్రి జీవనజ్యోతి ఆధ్వర్యంలో 2 లక్షల చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఆనందరావు, బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్, వి ఎల్ ఈ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో చెక్కు పంపిణీ చేయడం జరిగింది.

## బిసి గురుకులం లో వార్షిక దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17రాయికల్ మండలంలోని అల్లీ పూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల వార్షిక వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి వరకు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహసిల్దార్ మహమ్మద్ ఖయ్యాం మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఅన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి, ఈ కార్యక్రమంలో అర్ సీ వో గౌతమ్ రెడ్డి, వెంకట రమణ, మమత, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణం లో భౌతిక మరియు జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బొడ్డుపల్లి రక్షిత( భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) మొదటి స్థానంలో నిలిచింది .ఏ దీక్షాయిని (రాయికల్ కస్తూర్బా పాఠశాల) ద్వితీయ స్థానంలో నిలిచింది . ఎంపికైన ఇద్దరు విద్యార్థులు ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయిపోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజింగి రాజేశం, కలవకోట కార్తీక్, పద్మ విజయకుమార్, రాజేందర్, రమేష్,రత్నాకర్, ఉమారాణి మండలం లోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈత వనాన్ని దగ్ధం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ శివారులో ప్రస్తుతం గీస్తున్న ఈత వనాన్ని రాయికల్ కు చెందిన ఓ వ్యక్తి కావాలనే నిప్పంటించి దగ్ధం కావటానికి కారకుడు అయ్యారని మైతాపూర్ గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల ఎక్సయిజ్ సి ఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు బత్తి మహేష్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వ్యక్తి భూమిలో ఉన్న ఈతవనాన్ని గీస్తూ జీవనోపాధి పొందుతున్నామని గత మూడు రోజుల క్రితం రాయికల్ కు చెందిన బైరి రాజశేఖర్ అకారణంగా ఈతవనాన్ని దగ్ధం చేయడంతో పాటు గత 3 రోజుల క్రితం నిచ్చెనలు, ఈత కుండలను ధ్వంసం చేశాడని చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకుంటూతమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

## భువనగిరిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర రావు70 వ. పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. మొక్కలు నాటి. పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని. ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించార ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ప్రజా ప్రతినిధులు. పార్టీ కార్యకర్తలు. అభిమానులు. తదితరులు పాల్గొన్నారు

## ఆలయాల అభివృద్ధి కి 85 లక్షల నిధులు

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెల్లడి

### నిధుల మంజూరుపై నియోజక వర్గ ప్రజల హర్షం

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 17:జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లోని పలు ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ప్రజల విన్నపం మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి 85 లక్షలు మంజూరు చేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వెల్లడించారుజగిత్యాల నియోజక వర్గంలోని వివిధ ఆలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు జగిత్యాల కోదండ రామాలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రు.10 లక్షలు కిచేన్ స్టోర్ రూం నిర్మాణం కోసం 10 లక్షలుజగిత్యాల పట్టణంలోని ఎడ్ల అంగడి సమీపంలోని రామాలయం ప్రహారీ నిర్మాణానికి 10 లక్షలు లక్ష్మిపూర్ లోని రామాలయం ప్రహారీ నిర్మాణం కోసం రు.5లక్షలు మంజూరయ్యాయని వివరించారు కన్నపూర్ ఎల్లమ్మ దేవాలయం ప్రహారీ నిర్మాణానికి 5 లక్షలు, పొరండ్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ప్రహారీ కోసం 5 లక్షలు లింగం పేటలోని శివాలయం ప్రహారీ నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరాయయ్యాని జీవన్ రెడ్డి తెలిపారు జగిత్యాల పట్టణంలోని గాయత్రి టెంపుల్ ప్రహారి కోసం 5 లక్షలు దగ్గులమ్మ ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 10లక్షలు ఉప్పరి పేటలోని హనుమాన్ ఆలయం ప్రహారీకి రు.5లక్షలు, తాటిపల్లి లోని సురభి గోశాల ప్రహారీ నిర్మాణం కోసం 10 లక్షలు బీర్ పూర్ మండలం కోల్వాయి లోని ఎల్లమ్మ ఆలయ ప్రహారీ కి 5లక్షలు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారునియోజక వర్గంలోని ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 85 లక్షలు మంజూరు చేయడం పై నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం తోపాటు నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17 :మడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి.దీనికిముఖ్య అధితిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా మెడిపెల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి గౌరవ కెసిఆర్ గారికి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ పంపిణి చేసిన మెడిపెల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు వారి కెసిఆర్ గారి పుట్టినరోజును ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు గారు,పార్టీ అధ్యక్షులు సత్తి రెడ్డి గారు, మార్కెట్ చైర్మెన్,సీనియర్ నాయకుడు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, లు,ఎంపీటీసీ లు,మెడిపెల్లి %డ% బిమారం మండల వివిధ స్థాయి నాయకులు,యూత్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి ముటా గుట్టు రట్టు చేసిన గొల్లపల్లి పోలీసులు

### వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 17:గంజాయి తరలిస్తున్న ముఠాను జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీసులు పెట్టుకున్నారని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారుజగిత్యాలజిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లలో గంజాయి నిర్మూలనకు జగిత్యాల డి ఎస్పీ రఘు చందర్ ఆద్వర్యంలో ధర్మపురి సీ ఐ రామ్ నరసింహా రెడ్డి గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ సిబ్బందితో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారని శనివారం పోలీసులు తెలిపారుజగిత్యాల డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారంగత రెండు సంవత్సరాల నుండి నిందితులు మారంపెల్లి లక్ష్మన్ దొమ్మటి కార్తీక్ గంజాయి తాగుటకు బానిస అయ్యారని ఖర్చులకు డబ్బులు లేకపోవడంవలన గంజాయి ఎక్కడైన తక్కువ ధరకు కొని ఇక్కడకు తీసుకవచ్చి తాగే అంత తాగి మిగిలిన గంజాయి ఎక్కువ ధరకు అమ్మితే పైసలు ఎక్కువ వస్తయని దాని తోటి వారి ఖర్చులు తీర్చుకుంటు, జల్సాలు చేయవచ్చని నిందితులు నిర్ణయించుకున్నారుగంజాయి ఎక్కడ దొరుకుతుందని తెలుసుకోగ వారి స్నేహితుడు పెగడపెల్లి కి చెందిన అజయ్ ఒడిస్సా రాష్ట్రాములో నూకరాజు అనే వ్యక్తి వద్ద గంజాయి తక్కువ ధరకు దొరుకుతుందని అతని వద్ద గంజాయి తీసుకొని వస్తే మనం వాడుకుని మిగిలింది ఎక్కువ ధరకు అమ్ముకున్దామని అజయ్ చెప్పి, నూకరాజు యొక్క అడ్రస్స్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు నిందితులు పల్సర్ బైక్ ఒడిస్సా లో నూకరాజును కలువగ నూకరాజు గంజాయి 13.24 కిలోలు చరాస్ 40 గ్రాముల అట్టి వాటిని బ్యాగులో వేసుకొని అక్కడే పడుకొని బైక్ మీద భద్రాచలం, కరీంనగర్ మీదుగా అబ్బాపూర్ కి వస్తుండగా సాయంత్రం చిల్వకోడూర్ టీ జంక్షన్ వద్దకు రాగేనే నిందితులను పట్టుకొని నిందుతుల వద్ద నుండి 13.24 కిలోల గంజాయి, 40 గ్రామ్స్ చరాస్, రెండు సెల్ ఫోన్లు , ఒక పల్సర్ బైక్ ని స్వాదీనపర్చుకున్నామని వివరించారు స్వాదీన పరచుకున్న గంజాయి , చెరాస్ రూ.2.65 లక్షల విలువ వుంటుందని డిఎస్పీ రఘు చందర్తెలిపారు పట్టుపడిన నిందితులు మారంపెల్లి లక్ష్మన్ గ్రామం బాలపల్లి జగిత్యాల రూరల్ మండలం కాగాదొమ్మటి కార్తీక్ అబ్బాపూర్ గ్రామ0 మండలం గొల్లపల్లిలు పట్టుబడ్డారని మిగిలిన ఇద్దరుఅజయ్ పెగడపల్లి నూకరాజు ఒడిస్సాకు చెందిన ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారునిందితులను పట్టుకొని గంజాయి 13.282 కిలోలను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గారు, ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి గొల్లపల్లి ఎస్సై చిర్ర.సతీష్ సిబ్బంది జె.వేణు హలీం లక్ష్మన్, రమేష్ వేణు సి డి ఆర్ వింగ్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందిచారు

## బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఘనంగా జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 17తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల మున్సిపాలిటీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..అనంతరం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. తనంతరం మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు మన ప్రియతమ నాయకుడు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి 70 వ జన్మదిన శుభాకాంక్షలు. ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించాలని మండల బిఆర్ ఎస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహ గౌడ్, మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం,మెట్టు మహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాస్ పేట కృష్ణ, సహాయ కార్యదర్శి దొడ్డి మల్లేష్, సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి,కౌన్సిలర్లు ఎండి బాబాషరీఫ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బొడిగ బాలకృష్ణ, తాడూరి పరమేష్, సీనియర్ నాయకులు సుర్వి మల్లేశం గౌడ్, ఆరుట్ల లింగస్వామి,దొడ్డి శ్రీశైలం, కానుగు శేఖర్, గంగాదేవి రమేష్, బాబు,శివ,

## గ్రామీణ క్రీడోత్సవాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోత్కూరు పాత తాలూకా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారు జాతీయ జెండా ఎగురువేసి,విద్యార్థుల యొక్క గౌరవ వందనం స్వీకరించారు.ఈ క్రీడాల ప్రారంభోత్సవంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నృత్యాలు,అందరిని అలరించాయి.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతు ఈ క్రీడోత్సవాలు విద్యార్థులకు ఎంతో విలువైన జీవిత పాఠాలు నేర్పుతాయన్నారు.జీవితంలో గెలుపు ఓటములు సహజమన్నారు.ఇప్పుడు ఒత్తిడితో కూడుకున్న చదువులో క్రీడలు శరీర దారుఢ్యనికి తోడ్పడతాయన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చాలా దోహదపడతాయన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 17యాదాద్రి భువనగిరి జిల్లాలోని పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నెల 19వ తేదీన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సమావేశానికి రావడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఉద్యమం ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ పట్టుదలతో అంతీమ దశకు చేరుకున్న సందర్భంగా వర్గీకరణ ఉధ్యామంలో యావత్తు మాదిగ జాతి మొత్తం పాల్గొన్నాలి పిలునిచ్చారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్ మాట్లాడుతూ మండల బాధ్యులు గ్రామ శాఖ బాధ్యులు ప్రతి ఒక్కరు సమావేశానికి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది...

## కులగణనకు అసెంబ్లీ ఆమోదం హర్షణీయం

### 'సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యలకు ధన్యవాదాలు" ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వములో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సమావేశంలో కులగణన బిల్లు తీర్మానం ప్రవేశ పెట్టడం ఏకగ్రీవంగా ఆమోదం గావించడం హర్షణీయం. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఉపకరించే కులగణన బిల్లుకు నాంది పలికిన సి ఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ ఓబిసీ సెల్ మండల అధ్యక్షుడు బీర్ల ఫౌండేషన్ ఇంచార్జీ బత్తిని ఉప్పలయ్య గౌడ్.

## కేంద్ర మంత్రి వర్యులు జీ కిషన్ రెడ్డి బస్సు యాత్ర ఈనెల21న మధ్యాహ్నం ఆత్మకూరుకి చేరుకుంటున్నందున సందర్భంగా విజయవంతం చేయాలని పిలుపు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఫిబ్రవరి నెల 21న ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలను, నాయకులను ,ప్రజలను భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు దయ్యాల కుమారస్వామి కోరుతున్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జోగు ముత్తయ్య మృతదేహానికి నివాళులు అర్పించి5000/-రూ,, ల ఆర్థిక సహాయం అందించిన కూరెళ్ళ గ్రామ బిఆర్ఎస్ శాఖ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మరియు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు జోగు ముత్తయ్య శనివారం రోజున మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కూరెళ్ళ బిఆర్ఎస్ గ్రామ శాఖ పార్టీ కందువా కప్పి నివాళులర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ, జిల్లా నాయకుడు ఉప్పల నరసింహ, మండల యువజన విభాగం కార్యదర్శి నిమ్మనగోటి గణేష్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, మండల నాయకుడు భాష బోయిన యాద మల్లయ్య, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము సురేష్ ,నాయకులు నార్కట్పల్లి ఐలయ్య, కూరెళ్ళ రవి, నార్కట్పల్లి రవి, ఉప్పల విశ్వనాథం, నార్కట్పల్లి యాదయ్య ,నార్కపల్లి నరసయ్య ,నార్కట్పల్లి మచ్చగిరి, నార్కట్పల్లి పాపయ్య ,జోగు నరసయ్య, గడ్డం పోశయ్య, నార్కట్పల్లి రవి, జోగు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా శనివారం రోజు తాజా మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## పుల్లాయగూడెం గ్రామ పంచాయతీ కార్మికుడు జోగు ముత్తయ్య మృతదేహానికి నివాళులు అర్పించి 5000/-ల ఆర్థిక సహాయం చేసిన వైస్ ఎంపిపి బాషబోయిన పద్మ పాపయ్య యాదవ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పులయిగూడెం గ్రామపంచాయతీ సిబ్బంది జోగు ముత్తయ్య శనివారం మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆత్మకూరు (ఎం)మండలం వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ పాపయ్య యాదవ్ రూపాయలు 5000/-లు,మరియు 50 కిలోలు బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ యాదవ్, ఎండి మౌలానా , గనగాని శ్రీనివాస్, సోమనబోయిన సత్తయ్య , భాషబోయిన వెంకటయ్య, వేట కృష్ణారెడ్డి ,నర్రముల గణేష్ ,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కురేళ్ల రవి, ఆగయ్య, రంగయ్య, సోమయ్య మహిబెలి, నరసయ్య, నరేష్, కుమార్, గడ్డం స్వామి, ఎరుపుల రవి, బిక్షమయ్య, తదితరులుపాల్గొన్నారు.

## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు మరియు క్రీడోత్సవాలకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సవాలకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్-ధనలక్ష్మి ( సాయి సేవ సమితి అధ్యక్షురాలు) 30,116/-రూ,,లుబీ తడక హరినాధం గుప్తా(శ్రీహరి మెడికల్ జనరల్ స్టోర్స్,%ఉ% క్లాత్ షోరూం)11,116/- రూ,,లు బీ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,కొరటికల్ మాజీ ఎంపీటీసీ కందడి అనంత రెడ్డి 5116/- రూ,,లు బీ రంగ శ్రీనివాస్ గౌడ్ (టైలర్)5116/-లుబీపద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల యాదగిరి 5116/-లుబీపిఎసిఎస్ వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్ 5116/-రూ,,లుబీకిసాన్ సెల్ మండల అధ్యక్షులు,ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ యాజమాని నాగం లక్ష్మారెడ్డి 5116/- రూ,,లుబీబిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న 5116/-రూ,,లుబీకౌకుంట్ల అనంత రెడ్డి (శ్రీ లక్ష్మి సాయి బోర్ వేల్స్) - 5116/- రూ,,లుబీబండారి గోపాల్ (వెజిటేబుల్ మార్కెట్) 5116/- రూ,,లుబీ విరాళంగా రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, యూత్ సభ్యులు మల్ల క్రాంతి, తొండల అనిల్, పంజాల రాజు, కోరే మహేష్, నాతి వినయ్, లోడి మహేష్,చేపూరి సాయి, లోడి ప్రదీప్, బుషిగంపల లోకేష్,పబ్బతి సంజయ్, ఉగ్గె ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఫతేపూర్ గ్యాస్ పైప్ లైన్ గుంతలో పడి యువకుడు మృతి

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 17: (వార్త మిర్రర్ న్యూస్): గ్యాస్ పైప్ లైన్ గుంతలో పడి యువకుడు మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధి ఫతేపూర్ ఎనిమిదవ వార్డుకు చెందిన హనుమగళ్ళ రవీందర్ (38) ఈనెల 16వ తేదీ ఇంట్లో నుండి బయటికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. శనివారం మధ్యాహ్నం స్థానికులు ఫ్లైఓవర్ కింద గుంతలో ఓ మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## భూమిక కబ్జా చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోండి.. కడారి అంజయ్య

( వార్త మిర్రర్ ) మహేశ్వరం .. బాలాపూర్ మండల పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ మున్సిపల్ లో బడా బాబులు కబ్జా చేస్తున్నారని కడారి అంజయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 144 సర్వే నంబర్ లో కళ్లెం నిరంజన్ రెడ్డి, కళ్లెం శివరంజన్ రెడ్డి, కళ్లెం సంజీవరెడ్డి, ప్రకాష్ రెడ్డి అనే దుండగులు మా భూమిని కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా 15 ఎకరాల భూమిని కబ్జా చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకొని మా భూమిని అప్పగించాలని మీడియా సమక్షంలో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కడారి అంజయ్య, కడారి శంకరయ్య, మల్లేష్, వెంకటేష్, అశోక్, రాజు, శశికళ, రాధిక, మమత, భాగ్య, రమాదేవి, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## జాతరలో విస్తృత వైద్య సేవలు :: పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

### జాతర లో ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలి :: హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా

### అత్యధికంగా 40 బైక్ అంబులెన్స్ ఏర్పాటు :: హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్

మేడారం,ఫిబ్రవరి, 17,వార్త మిర్రర్శనివారం మేడారం హరిత హోటల్ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా ఐఏఎస్ , హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తులకు విస్తృత వైద్య సేవలు అందించాలని భక్తుల రద్దీ పెరుగుతున్నా దృష్ట్యా వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. వైద్యులు దేవుడి తో సమానం అని అమ్మ జన్మిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలని అన్నారు.హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినా ఐఏఎస్ మాట్లాడుతూ జాతర లో ముఖ్యంగా ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలని ఫుడ్ సేఫ్టీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు భక్తులకు తెలిసే విధంగా సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం లో తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం లో 24/7 వైద్య సేవలు అందించాలని మెడిసిన్ కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ 40 జి వి కే అంబులెన్సు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో నిరంతరం వైద్య సిబ్బంది ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు ఉండేలా చూడాలని ఎండలు తీవ్రంగా ఉన్నా నేపథ్యం లో క్యూ లైన్ లో ఉండే భక్తులకు ఓ ఆర్ ఎస్ అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ అలేం అప్పయ్య , సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జగదీష్ , ఏటూరు నాగారం ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సురేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర విజయవంతం చేయడం లో మీడియా కీలక పాత్ర పోషించాలి :: పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ ఎ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. మీడియా ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మంత్రి సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించిన మేడారం జాతర పుస్తక అవిష్కరణ

మేడారం, ఫిబ్రవరి 17, వార్త మిర్రర్ శనివారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా ప్రతినిధుల తో ఏర్పాటు చేసిన మీడియా ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి సీతక్క పాల్గొన్నారు.సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని , మీడియా టీ షర్ట్ లను మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శబరిష్ లతో కలిసి అవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతర విజయవంతం చేయడం లో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. జాతర కు రాలేని భక్తులకు మీడియా ప్రసార సాధనాల ద్వారా ఇంట్లోనే టెలివిజన్ చూస్తూ వన దేవతల దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని , శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా కవరేజ్ చేయాలని అన్నారు.జాతర లో కవరేజ్ కి వచ్చే మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తామని తెలిపారు. అనంతరం మేడారం జాతర కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రూట్ మ్యాప్ తో ఉన్నా వీడియో ను రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ , సమాచార శాఖ అనదపు డైరెక్టర్ లక్ష్మణ్ , జిల్లా పౌర సంబంధాల అధికారి

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 : తెలంగాణ సాధించిన జాతిపిత.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) 70 వ జన్మదినోత్సవ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్ ,ఎంపీటీసీ యాస కవిత , రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్లు, కోరే బిక్షపతి, బీసు ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గొడ్డేటి శ్రీనివాస్ యాదవ్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ ,సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న ,మండల నాయకులు చుంచు నర్సయ్య ,సోలిపురం ఉపేందర్ రెడ్డి ,లక్ష్మీనారాయణ , విద్యార్థి విభాగం నాయకులు నాతి మల్లికార్జున్, యాస మహేందర్ రెడ్డి, మాద సత్తయ్య గౌడ్, లోడి ఉపేందర్, కదిరే నవీన్, కొండపల్లి సాంబ, లొడి మధు, మద్దెల సాయిరాం గౌడ్, వెంకటేష్ నాయక్, కొమ్మరాజుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలు విలువ గల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్న భద్రాచలం టౌన్ పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి 17, వార్త మిర్రర్ :భద్రాచలం పట్టణం నందు ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా ఉదయం సుమారు 04.15 గంటలఒడిస్సా రాష్ట్రం, మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ వెళ్ళు ఒక ప్రైవేట్ ట్రావెల్స్ కి చెందిన బస్సును ఆపి తనిఖీ చేస్తుండగా,ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి కంగారూ పడుతూ భయంతో బస్ లో నుండి కిందకు దిగడానికి ప్రయత్నిస్తుండగా వెంటనే పోలీస్ వారు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందిపట్టుబడిన నిందితుడుతో పాటు బస్ లోనే ఉన్న 7 గురు అతని సమీప బందువులు కలిసి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ నిషేధిత గంజాయిని కలిమెల,మల్కనగిరి,ఒడిస్సా రాష్ట్రం నుండి కోలా ఆనంద్ బుజ్జి మరియు బాల్ రెడ్డి ల నుండి సుమారు 4 క్వింటాల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి,అట్టి గంజాయిని ప్లాస్టిక్ ట్రేల అడుగు భాగంలో మరియు డోర్ మ్యాట్ ల మధ్య భాగంను కత్తిరించి వాటిని ఒక దానిమీద మరొకటి పేర్చినారువాటి మధ్య భాగాలలో వారు కొనుగోలు చేసిన గంజాయి ప్యాకెట్లను ఎవరూ కనిపెట్టకుండా దాచిపెట్టి సాధారణ ప్రయాణికులు లాగాబస్సు సిబ్బందిని మరియు తోటి ప్రయాణికులను నమ్మించి ప్లాస్టిక్ %ఉ% డోర్ మ్యాట్ లు అమ్మే వాళ్ళలా నటిస్తూ అక్రమంగా గంజాయిని హైదరాబాదుకు తరలించి అక్కడ అధిక ధరకు అవసరం ఉన్న వ్యక్తులకు అమ్మే ఉద్దేశ్యంతో వెళ్ళుచుండగా భద్రాచలం టౌన్ పోలీస్ వారు సదరు వ్యక్తులను అరెస్టు చేయడమైనదిసుమారు ఒక కోటి రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గంజాయిని పోలీసు వారు స్వాధీనపర్చుకొని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపిన పోలీస్ అధికారులు.

## బెజ్జంకి మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు కేకు కట్ చేసి,స్వీట్లు,పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిపారాని,కేసీఆర్ తెలంగాణ ఆస్తి అని,తెలంగాణ ప్రజల ప్రార్థనలు,దీవెనలు సీఎం కేసీఆర్‌పై చిరకాలం ఉంటాయని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల్లోనే రాష్ట్రాన్ని దిగ్విజయంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.వారు కలకాలం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా,మాజీ ఏఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య,ఏఎంసి ఉపాధ్యక్షులు హన్మండ్ల లక్ష్మారెడ్డి, గుబీరె మల్లేశం, తాజా మాజీ సర్పంచ్లు చింతల పల్లి సంజీవ రెడ్డి,రాగుల మొండయ్య,టేకు తిరుపతి, కర్రావుల మల్లేశం,ముక్కిస రాజిరెడ్డి,ముక్కిస తిరుపతి రెడ్డి, ఎర్రవెల్లి శ్రీనివాస్,ఎలుక దేవయ్య, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, మండల అధికార ప్రతినిధి బోనగిరి శ్రీనివాస్,దేవస్థాన చైర్మన్ బండారి రాములు,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్ ,దీటి రాజేశం,రాగుల మహేష్, గుగ్గిల్ల తిరుపతి,యువజన అధ్యక్షులు బిగుల్ల మోహన్,విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు పోట్లపెల్లి శివ,ఘనపురం తిరుపతి,యాలల పర్శారాములు,కల్లూరి రమేష్,లింగాల బాబు, లింగాల అర్జున్,బుర్ర ప్రభాకర్,జంగిటి శంకర్, మామిడ్ల తిరుపతి, పైడి గణేష్,మాంకాల బాబు, మాంకాల నగేష్, ముక్కిస అంజిరెడ్డి,వాసిమల్ల రమేష్,వడ్లూరి పర్శరాములు, తిప్పారపు మహేష్, బామండ్ల లక్ష్మణ్,బోనగిరి మధు, బోనగిరి నవీన్,భోజ రజనీకాంత్,ఎల రాజు,పంతం శ్రీనివాస్,ఎండి బాబుమియా,దొంతరవేని ఓదెలు,రాగుల అనిల్, రామంచ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం చంద్రశేఖర రావు70 వ జన్మదిన వేడుకలు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి17 తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినాన్ని బి ఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.మండల నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణకు విముక్తిని ప్రసాదించి తెలంగాణ తీసుకుని వచ్చిన జాతిపిత తెలంగాణ గాంధీ కేసీఆర్ అని కొనియాడారు,చావు అంచుల్లో కి పోయి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ తెచ్చినకెసిఆర్,గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేశారని వారి హయాంలో రైతాంగం ఎంతో సంతోషంగా ఉన్నారని,వ్యవసాయం లో,నిరంతర విద్యుత్తు, మిషన్ కాకతీయ రైతు బంధు,రైతు భీమా, కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,లాంటి పథకాలతో,కాలేశ్వరంప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారి వ్యవసాయం రంగం దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంది అని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేక పనులు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి రైతు మండల కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాసుగౌడ్ బి ఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దేగల పాండుయాదవ్ మాధ శంకర్ గౌడ్ కొండూరు వెంకటేశం ఐటి పాములసత్యనారాయణ ఐటిపాముల ప్రభాకర్ కొండూరు వెంకటేశం గంగాధర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన కమిషనర్ పి రామాజుల రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మున్సిపల్ కమిషనర్ పి రామా%శీ%జుల రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్చం అందించారు. భువనగిరి మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మున్సిపాలిటీకి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు

## జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ రోగుల వివరాలు వైద్యారోగ్య శాఖకు ఇవ్వాలి

### డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొండల్ రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా వ్యాప్తంగా 670 ప్రైవేట్ ఆస్పత్రిలలోని వైద్య సిబ్బందికి ఆయా ఆసుపత్రులలో వచ్చే రోగుల వివరాలను ఆన్ లైన్ లో జిల్లా వైద్యరోగ్య శాఖ కార్యాలయానికి సమాచారం అందించేలా వారికి అవగాహన శిబిరం నిర్వహించినట్లు నల్గొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ కొండలరావు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ని వైద్యారోగ్య శాఖ డివిజన్ కార్యాలయంలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో కొండల్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు, టీకా వివరాలు డెంగ్యూ, టీబి, తదితర వ్యాధుల చికిత్స కోసం వచ్చే వారి వివరాలను తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి సమర్పించాలన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందని, మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 3న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5సంవత్సరాల లోపు 1.59లక్షల పిల్లలకు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల 25పాఠశాలలో 1.5లక్షల నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణి చేయనున్నట్టు ఆయన తెలిపారు. అనిమియా కార్యక్రమం కింద 4200 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీలలో పిల్లలకు పరీక్షలు నిర్వహించి వైద్యమందిస్తున్నామని ఆయన అన్నారు.మిర్యాలగూడ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన సంఘటనపై విచారణ చేశామని నివేదిక ఉన్నతాధికారులకు అందజేయున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేస రవి పాల్గొన్నారు.

## పట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 17

జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు

బీఆర్ ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టి జగదీశ్వర్, మండల్ పార్టీ ఉపాధ్యక్షులు కాలే గణేష్,సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, సాధించిన రాష్ట్రాన్ని 10 ఏండ్లలోనే దేశాన్ని ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎల్లపుడు ఆరోగ్యంగా ఉండాలని,ప్రజల ఆకాంక్షకు మేరకు మరొకసారి సీఎం కావాలని తెలంగాణ ప్రజలందరూ కోరుకుంటున్నారని వారు జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పండాల దేవేందర్ గౌడ్,బీసీ సెల్ మండల్ నాయకులు మాజీ సర్పంచ్ కొంగర బీరప్ప,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పంది మైసయ్య,ఎంపళ్ల రవీందర్ రెడ్డి,ఉద్యమ నాయకులు గొరిగే శేఖర్ గౌడ్,నిట్టు శ్రీశైలం,చెరువెనుక దేవదాసు,జంగిలిప్రభాకర్,నిట్టు అంజయ్య,పార్టీ యువజన నాయకులు కొత్త దేవేందర్ గౌడ్,బిఆర్ఎస్వి నియోజకవర్గం కోశాధికారి కొత్తపలి సాయి గౌడ్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు హాజరయ్యారు.

## నర్సరీలలో మొక్కలను సంరక్షించండి

మందమర్రి ఫిబ్రవరి 17: వార్త మిర్రర్ ప్రతినిధి రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు.మండలంలోని చిర్రకుంట,ఆదిల్ పేట గ్రామపంచాయతీలలోని నర్సరీలను శనివారం ఆయన సందర్శించి,నర్సరీ నిర్వాహకులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను సైతం ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన వేసవికాలం ఎండలు ముదురుతున్నందున ఉపాధి హామీ కూలీలు ముందుగా పనికి రావాలని సూచించారు. అనంతరం నూతనంగా మండల ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాజేశ్వర్ ఆదిల్ పేట గ్రామంలోని మండల ఎంపిపి గుర్ర మంగ స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిపి గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఎంపీమిడిఓ రాజేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ బి బీరయ్య, ఈజిఎస్ ఏపిఓ రజియా,టిఏ లు,ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## ఓయూ లో ఘనంగా మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 ... మాజీ సీఎం చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా జరుపుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలి ఆవరణంలో బీఆర్ఎస్వీ నాయకులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుంగ బాలు మాట్లాడుతూ.యావత్ విద్యార్థి లోకం తరపున కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నాడు నీళ్లు, నిధులు, నియామకాల గురించి జరిగిన ఉద్యమం కేసిఆర్ గారి సారధ్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సహకారం అయింది. అని పత్రిక ముకంగా మాట్లాడటం జరిగిందిన్నారు.అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యోగాల నిమిత్తం పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా యాదాద్రి "శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతోలి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ముందుకాలంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి దేశ రాజకీయాలను ఆశించే స్థాయికి కేసీఆర్ ఎదగాలని తుంగ బాలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు బండారి వీరబాబు, బిఆర్ఎస్వి నాయకులు కొంపల్లి నరేష్, గుంటి ప్రభాకర్, శ్రీను నాయక్, మన్నే ప్రభాకర్, వెంకటేష్, వల్లమల్ల సూర్యప్రకాష్, రవీంద్ర నాయక్, సురేష్, రాంబాబు, అఖిల్, అజయ్, సూర్య కుమార్, అశోక్, చిరంజీవి, మహేష్, వెంకటేష్, భారత్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధి కి100కోట్లుకేటాయించాలి

### సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు లనూ రెగ్యులర్ చేయాలని డిమాండ్

### బకాయిలో వున్నా మెస్ ఛార్జీలు విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లంమహేష్

నల్గొండ వార్త మిర్రర్:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ముందు విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లంమహేష్ మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థీని, విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందు కు పోతాయని అన్నారు.మహత్మా గాంధీ యూనివర్సిటీ లో విద్యార్థినులు హాస్టల్ లో వసతి సరిపోకపోవడంతో విద్యార్థీనీలు చాలా ఇబ్బంది పడుతున్నారు.అమ్మాయి హాస్టల్లో అదనపు గదులు పెంచాలని డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయాలను అభివృద్ధి చేయలేని బిఆర్ యస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపారని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా యూనివర్సిటీనీ అభివృద్ధి చేయాలని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు లనూ రెగ్యులర్ చేయాలని అన్నారు.పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం యూనివర్సిటీ లకు వస్తే యూనివర్సిటీ కేంద్రాలు సమస్యలకు కేంద్రాలు మారుతున్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీ లను అభివృద్ధి చేయకుండా ప్రయివేటు యూనివర్సిటీ లకు రెడ్ కార్పెట్ పర్చడం దుర్మార్గం నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు నల్గొండ జిల్లాలో ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధికి జిల్లా మంత్రి తక్షణమే చొరవ తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ , మల్లేష్, సురేష్ , నవీన్, రాజు, తుకారాం,మధు, శ్రీకాంత్, మాఖ్లా, స్వాతి, అనూరాధ, లచ్చి రాం నక్షత్ర మౌనిక పాల్గొన్నారు.

# కులగణన తీర్మానాన్ని చట్టబద్ధం చేయాలి.... కులగణన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి

## తెలంగాణ ప్రభుత్వం బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు కనీసం 6 మంత్రి పదవులను, 10 ఎంపీ సీట్లను బీసీలకు కేటాయించాలి

## బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ డిమాండ్

హైదరాబాద్ వార్తా మిర్రర్ ప్రతినిధి...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఈ తీర్మానానికి మద్దతు తెలుపడం హర్షనీయమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు.. శనివారం బాగ్లింగంపల్లిలోని కేంద్ర కార్యాలయం నందు ఏర్పాటు చేసిన తెలంగాణ మేధావుల మేధోమధన కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీలు, సామాజిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు..సభాధ్యక్షత వహించిన దాసురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం అస్పష్టంగా ఉందని తీర్మానం కాకుండా దీనికి జ్యూడిషల్ కమిషన్ లేదా ప్రత్యేకమైన బిల్లు ప్రవేశపెడితే తెలంగాణ ప్రజానీకానికి మరింత ఉపయోగంగా ఉండేదన్నారు.. తెలంగాణలో ప్రభుత్వం మారినా నేటికీ బీసీలపై అవకాశాలపరంగా వివక్ష కొనసాగుతూనే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. గత ప్రభుత్వంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా కాంగ్రెస్ పాలనలో నేడు కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే బీసీల చేతుల్లో ఉన్నాయన్నారు.. బీసీలకు కూడా ఉపముఖ్యమంత్రి పదవి దక్కాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తామన్న కులగణకుకు చట్టబద్ధత లేకపోవడంవలన ప్రజాధనం నిష్ప్రయోజనమయ్యే అవకాశముందన్నారు .. అసెంబ్లీ తీర్మానం కంటే కులగణనను చట్టం చేయడం మరింత మెరుగైన విధానం అని దాసు సురేశ్ తెలిపారు. 2016లో కర్ణాటకలో 160 కోట్లతో 45 రోజులు లక్షా అరవై వేల మందితో నిర్వహించిన కులగణన ఫలితాలు నేటికీ బయటకు రాక ఫలితాలు ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడకపోవడాన్ని ఒకసారి పరిశీలించాలన్నారు .రాష్ట్రంలో ఆస్తులు అగ్రవర్ణాలకు , అప్పులు బలహీన్న వర్గాలకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటివరకు రాష్ట్ర అప్పు 7.33 లక్షల కోట్లు కాగా కాళేశ్వరంలో అదనపు టిఎంసి కోసం వెచ్చించింది 1,40,000 కోట్లు అయితే ప్రతి సంవత్సరం అప్పుల వడ్డీకి చెల్లించడానికి 14000 కోట్లు ఖర్చు అవుతుండగా దీని భారం బలహీనవర్గాల మీద పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు..కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్లో హామీ ఇచ్చిన విధంగా ఐదు సంవత్సరాలకు గాను బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ను కేటాయిస్తామని, నిధులను సబ్ ప్లాన్ లో చేరుస్తామని కాంగ్రెస్ చెప్పిన హామీ ఏమయిందని దాసురేష్ ప్రశ్నించారు.. ఈ హామీ ప్రకారం ఈ వార్షిక బడ్జెట్లో చేర్చాల్సిన 20 వేల కోట్లకు గాను కేవలం 8000 కోట్లను మాత్రమే బీసీ సంక్షేమానికి వినియోగించడం ఏ మేరకు సబబు అని ప్రశ్నించారు..బీసీల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ కంటే మెరుగ్గా పనిచేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బీసీలకు కేటాయించిన నాలుగు మంత్రి పదవులు అయినా ఎందుకు కేటాయించలేక పోతుందని ప్రశ్నించారు.. మంత్రి పదవులకు ప్రాతినిధ్యం లేని కులాలకు చెందిన వాకిటి శ్రీహరి

ముదిరాజ్, వీర్లపల్లి శంకర్, బీర్ల ఐలయ్య , మఖన్ సింగ్, ఆది శ్రీనివాస్ లేదా అపారమైన అనుభవం ఉన్న మహేష్ కుమార్ గౌడ్ లకు ఎందుకు అవకాశం కల్పించరని ప్రశ్నించారు..బీసీ ఉద్యమ నేత విజిఆర్ నారగోని అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలే తప్ప అవినీతి అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.. ప్రభుత్వం నియమించుకున్న సలహాదారులు ఉన్నత స్థాయి పదవులను కేవలం ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టడం , ప్రాతినిధ్యం ఇవ్వడం సమసమాజ నిర్మాణానికి విఘాతకమన్నారు..ఇతర వర్గాలకు సమర్ధత లేదా అని ప్రశ్నించారు..సీఎంఓలో బీసీలకు సముచిత ప్రాధాన్యత ఎందుకు లేదన్నారు ..మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , గురుకుల పాఠశాలలకు సమీకృత భవనాలను ఎప్పటి వరకు పూర్తి చేస్తారో కాలపరిమితిని తెలపాలన్నారు.. ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి,ా హైదరాబాద్ జిల్లా నుండి ఒక్క మంత్రి లేకపోవడం పరిపాలన సౌభ్యానికి ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు.. అనుభవజ్ఞుడైన ఆకునూరి మురళి (ఐఏఎస్) లాంటి వారిని కాదని ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ డిజిపి మహేందర్ రెడ్డి కి టీఎస్పీఎస్సీ చైర్మన్గా నియమించడం దేనికి నిదర్శనం అన్నారు.. పాత నియామకాలే తప్ప కొత్త నోటిఫికేషన్లు ప్రభుత్వంలో కరువైనాయన్నారు.సోషల్ జస్టిస్ జాక్ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ , ఉదయపూర్ డెకరేషన్ ప్రకారం ప్రతి పార్లమెంటు నియోజకవర్గం లో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను బీసీలకు కేటాయిస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని దాసు సురేశ్ ప్రశ్నించారు.. పార్లమెంటు సీట్ల పంపకంలో నైనా బీసీలకు పది సీట్లు కేటాయించాలన్నారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ చైర్మన్ ఆళ్ల రామకృష్ణ ,బిసి రాజ్యాధికార సమితి సెక్రటరీ సుధాకర్ , వై బాలకృష్ణ , మహిళా అధ్యక్షురాలు బోసం ఊర్మిళ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న , ప్యారసాని దుర్గేష్, వైద్యనాథ్, సికిందరాబాద్ నియోజక వర్గ కన్వీనర్ బొమ్మ నరేందర్ , వరంగల్ జిల్లా కన్వీనర్ పొదిల రాజు , పన్నీరు కృష్ణ కొండా యాదగిరి, దాసు బలరాం తదితరులు పాల్గొన్నారు .

# కులగణనకు అసెంబ్లీ ఆమోదం హర్షణీయం

## " తాజా మాజీ మండల కేంద్రం ఆత్మకూరు(ఎం)సర్పంచ్ జన్నాయికోడె నగేష్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వములో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సమావేశంలో కులగణన బిల్లు తీర్మానం ప్రవేశ పెట్టడం ఏకగ్రీవంగా ఆమోదం గావించడం హర్షణీయం. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఉపకరించే కులగణన బిల్లుకు నాంది పలికిన సి ఎం రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపిన ఆత్మకూరు(ఎం)మండల తాజా మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు, ఆత్మకూరు గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 17 వార్త మిర్రర్ :ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బస్ స్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమంతా నీటితో నింపి ప్రజల గుండెల్లో పోనిగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి అని ఆయన కోరారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ,గాజుల ఆంజనేయులు,నీల రవికుమార్,కౌన్సిలర్లు విరమోని అంజి గౌడ్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, మహ్మద్ రైస్,గోపాలదాసు చెన్నయ్య,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,గాజుల రాజేష్,తౌఫిక్ ఖాద్రి,ఇలియస్,మాధవరం జనార్దన్ రావు,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,ఇలియస్ పటేల్,బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తూలిసిరాం,రాఘవ చారి,సరికొండ జనార్దన్ రాజు, జనీబాబా ,పొట్ట మురళి, బురన్,ఎర్ర రాజు,లెండల లక్ష్మీకాంత్,తరి గోవర్ధన్, అంకురి వెంకటయ్య, ముత్యాలు, సత్తార్, మైబెల్లీ,ముదిగొండ హరిదాస్,చంద్రమౌళి,గుదేటి సత్యం,జానీ, సతీష్, ఫయాజ్, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండల కేంద్రంలో పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమనేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు కలకాలం హాయిగా జీవిస్తూ ప్రజాసేవలో తెలంగాణ ప్రజల అభివృద్ధికై ప్రతినిత్యం సేవలందించాలని కోరుకున్నారు. చిట్యాల మండల కేంద్రంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గౌడ్ కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో పల్లపు బుద్ధుడు రూపని యాదయ్య తో కలిసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి మన ప్రాంత అభివృద్ధికై కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆనందంగా జీవితం గడుపుతూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు అందించాలని, ఈ ప్రాంత అభివృద్ధికై ఎల్లవేళలా కెసిఆర్ సహాయ సహకారాలు ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ సీనియర్ నాయకులు గోపగోని నరసింహ గౌడ్, యువజన నాయకులు బొలుగూరి సైదులు, బోయ స్వామి, మాధగోని రామకృష్ణన్ నరేష్, రాచమల్ల నరేష్ చిక్కుడు సందీప్, రూపాని నరసింహ, నగేష్, వెంకన్న, శ్రీను, మల్లేష్, దిలీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు

## 21 సెంచరీ అకాడమీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.. ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్

## అనుమతి లేని అకాడమీపై విచారణ చేసి రద్దు చేయాలి

## ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్ డిమాండ్

## మీడియాపై దురుసుగా ప్రవర్తించిన యాజమాన్యం

వార్త మిర్రర్ శంషాబాద్అకాడమీలో చదువుతున్న బాలికలను సంరక్షించడంలో నిర్లక్ష్యం వహించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ %ాఖీ×% నాయకులు డిమాండ్ చేశారు . శనివారం శంషాబాద్ రాల్లగూడ లో ఉన్న 21 సెంచరీ కృష్ణ ప్రదీప్ ఐఏఎస్ అకాడమీ ఎదుట ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళన ధర్నా నిర్వహించారు. అకాడమీలో 13, 14 తేదీలలో వార్షిక దినోత్సవాలు నిర్వహించారు. అకాడమీలో చదువుతున్న విద్యార్థినీ 14వ తేదీన అందులో అధ్యాపకులుగా పనిచేస్తున్న సూర్య దీప్ ఆమెను కిడ్నాప్ చేశాడు. పెళ్లి చేసుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయంపై తల్లిదండ్రులు ఆరా తీయడంతో యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితునిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిన్న రిమాండ్ కు తరలించారు. ఈ విషయంపై శనివారం అకాడమీ వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఆందోళన ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని పోలీస్ వాహనాల్లో తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే. వై. ప్రణయ్ మాట్లాడుతూ వెంటనే అకాడమీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ విద్య సంస్థలో చదువుతున్న విద్యార్థి కనిపించకుండా పోవడంలో యాజమాన్యం నిర్లక్ష్యం కనిపిస్తుందని గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగాయని ఆరోపించారు. విద్యార్థులను సంరక్షించడంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కేసు నమోదు చేయాలన్నారు. 21 సెంచరీ అకాడమీకి శంషాబాద్ లో అనుమతులు లేవన్నారు. ఇక్కడ చదివే రెగ్యులర్ విద్యార్థులంతా వేరే కాలేజీలో అడ్మిషన్ తీసుకున్నారని తెలిపారు. మొయినాబాద్ రిజిస్ట్రేషన్ చేసుకొని అక్కడి రిజిస్ట్రేషన్ తో శంషాబాద్ లో అకాడమీ నిర్వహిస్తున్నారన్నారు. శంషాబాద్ ఇతర కళాశాలలో అడ్మిషన్లు ఉన్న పిల్లలను ఇక్కడ చేర్చుకొని వారి నుంచి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేసి తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. అనుమతులు లేని అకాడమీ ఎలా కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ఎక్కడ చూసినా బాలికలపై యువతులపై దౌర్జన్యాలు లైంగిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని 21 సెంచరీ అకాడమీ వెంటనే మూసేయాలని అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోహెల్, ప్రసాద్, కౌశిక్, పవన్, ప్రదీప్, చందు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మృథ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ అధ్యక్షుడిగా చొల్లేటి భాస్కరచారి

దేవరకొండ ఫిబ్రవరి 17 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని శ్రీ మృథ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శనివారం నాడు పెరికేటి రామాచారీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం ఈ సర్వసభ్య సమావేశంలో ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా చొల్లేటి భాస్కర చారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చోల్లేటి భాస్కర చారి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పై హర్షం వ్యక్తం చేస్తూ త్వరలోనే కార్యవర్గం ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ ఆలయ కమిటీ సభ్యులకు, విశ్వబ్రాహ్మణ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని వేళల దేవాలయ అభివృద్ధికి తొడ్పాడుతనని తెలిపారు. గతంలో వీరు చేసిన సేవ వర్ణాతీతం అని విశ్వ బ్రాహ్మణ సభ్యులు కొనియాడారారు.ఈ కార్యక్రమంలో రాఘవాచారి, కృష్ణమాచారి, విఠలాచారి, భీష్మాచారి, శ్రీనివాస చారి,వెంకటాచారి, భీష్మాచారి, అశోక్ చారి, మధుసూదనా చారి, జగదీశ్వర చారి, సుబ్బయ్య చారి, ఇంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కుమారుడు సూర్య

ములుగు, ఫిబ్రవరి, 17 వార్త మిర్రర్ నిన్న రాత్రి జంగాలపల్లికి చెందిన కోటూరి వినోద రోడ్డు ప్రమాదం జరిగి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి లిదనసరి సీతక్క కుమారుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిదనసరి సూర్య వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం గా 5,000 రూపాయలు సహాయం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాఅధ్యక్షుడు కూనురు అశోక్ గౌడ్ వార్డు సభ్యులు బూరం చేరాలు కోటి. రాజేందర్. శ్యామ్. వెంకటేష్. లక్ష్మణ్. ఎల్లయ్య గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

# ఖప్రాయపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 17 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనిని ఆకస్మికంగా సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ జీ వీరారెడ్డి. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు గరిష్ఠ వేతనం 272 రూ,, లు అందేలా కొలతలు ప్రకారం చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వీరివెంటా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఏఫ్ఏ ఉన్నారు.

## ఎమ్మెల్యే కుంభంని మర్యాదపూర్వకంగా కలిసినమున్సిపల్ కమిషనర్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 17

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన భువనగిరి మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి నూతన మున్సిపల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రామాంజులరెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భువనగిరిమున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు.

# కుల గణన బిల్లు ఆమోదం హర్షనీయం

మందమర్రి ఫిబ్రవరి 17: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో బీసీల కుల గణన సమగ్ర బిల్లును ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ తెలిపారు. శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ముందుగా బిల్లుపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ బిల్లుతో బిసి లకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక,ఉపాధి అవకాశాలలో మేమేంతో మాకంతా అనే వాటా దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కుల గణన తీర్మానం చేసి, ఆమోదించడం పై పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డ వివేక వెంకట్ స్వామికి, అదేవిధంగా కులగణనపై పోరాటం చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా యువజన అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన విభాగం చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల సతీష్, మండల ఇంచార్జ్ ఎండి జమాల్, నాయకులు శ్రీనివాస్, చోటు, వినయ్, నిఖిల్, రాజు, మహేందర్ లు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా విజేతకు స్కూటి అందజేత

మందమర్రి ఫిబ్రవరి 17: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని అందుగుల పేట గ్రామ సమీపంలో గల నయరా పెట్రోల్ బంక్ లో నిర్వహించిన లక్కీ డ్రా పోటీల్లో గెలుపొందిన మామిళ్ల అరుణ్ కుమార్ కు శనివారం నయరా డిడిఎం క్షితీష్ సాహు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నయరా సంస్థ గత రెండు నెలలుగా పెట్రోల్ కస్టమర్ల కొరకు స్కీం ను ప్రవేశపెట్టి,ఆ స్కీముల్లో 200 రూపాయల పెట్రోల్ పోసుకున్న ప్రతి కస్టమర్ కు కూపన్లు జారి చేయడం జరిగిందన్నారు. ఈ స్కీంలో గెలుపొందిన వారికి పది రూపాయలు నుండి 1000 రూపాయలు నగదు బహుమతి అందిస్తూ,మెగా లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతకు స్కూటీని అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మేము సైతం స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ డీలర్ కే శ్రావణ్ కుమార్ ను అభినందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నయరా సేల్స్ అధికారి కోట శివ,మణిజిత్ కిషోర్, నయరా డీలర్ కే శ్రావణ్ కుమార్, మేనేజర్ ఎన్ చంద్రశేఖర్,సేల్స్ మెన్లు కుమార్, మహేష్, శేఖర్,మేము సైతం స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు బూబత్తుల శ్రీనివాస్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# శివ భక్త మార్కండేయ స్వామి రుద్రాభిషేకం

## అన్నదాన పోషకులు మసనం శ్రీను

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 17చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో బ్రహ్మోత్సవంలో భాగంగా ఈరోజు మహా శ్వాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం బడుగు బాలకృష్ణ అరుణ గోశిక భాస్కర్ సునీత దంపతులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. అన్నదాన సమర్పుకులు చౌటుప్పల్ మొట్టమొదటి సర్పంచ్ అయినటువంటి మసనం లక్ష్మయ్య వారి మనవడు మసనం శ్రీను వారి జ్ఞాపకార్థంగా స్వామివారి రుద్రాభిషేకం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ నీ మాజీ ఎంపీపీ చిక్క నరసింహ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహా, ప్రధాన కార్యదర్శి గోషిక భావన ఋషి,కౌన్సిలర్స్ పొలోజు శ్రీధర్ బాబు, బడుగు బాలరాజ్, బడుగు జయప్రకాష్,కోడి కృష్ణ, మసనం వేణు, తిరుమలేష్, మమత, సబితా, మసనం లక్ష్మయ్య వారి కూతురు పద్మ, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందనున్న అధికారికి సన్మానం

మందమర్రి ఫిబ్రవరి 17: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో ఎస్ఓటు డైరెక్టర్ పిపి గా విధులు నిర్వహిస్తూ, ఈనెల చివరన పదవీ విరమణ పొందనున్న జి నాగేశ్వరరావు శనివారం ఏరియాను సందర్శించిన సందర్భంగా, ఏరియా జిఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఏ మనోహర్, కార్యాలయం అధికారులు ఆయనకు పుష్పాగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి,మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మనోహర్ మాట్లాడుతూ,సిఎంఓ గా సింగరేణికి ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు. గతంలో ఏరియాలో కాసీపేట గని మేనేజర్ గా, కాసీపేట గ్రూప్ ఏజెంట్ గా, ఆర్ఎస్ కోల్ వాషరి ప్లాంట్ ఇంచార్జ్,ఏరియా రక్షణ అధికారిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి,కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు,ఐఈడి డిజిఎం రాజన్న,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్కే ప్రసాద్,ఏరియా రక్షణ అధికారి రవీందర్,ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్టేట్ అధికారి మైత్రేయ బంధు, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన పట్నం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 17 ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ ఇద్దరు కౌన్సిలర్లు జర్కోని బాలరాజు, పంది శంకరయ్య ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో శనివారం శాలువా కప్పుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు పై అవిశ్వాసతీర్మానం పెట్టి సంఖ్యాబలం లేక ఏ ఒక్క కౌన్సిలర్ హాజరు కాక అవిశ్వాసం వీగిపోయిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో ఈసీ శేఖర్ మామ, మాజీ మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మన్ ఇందిరాల రమేష్,మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య ,కౌన్సిలర్లు బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్,ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి,నీళ్ళ భాను గౌడ్,ఆకుల మమత ఆనంద్, మహమ్మద్ సుల్తానా బేగం మక్బుల్,జెర్కొని బాలరాజ్, పంది శంకరయ్య,పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# జీర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17 :జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ అలాగే 17వ వార్షికోత్సవం కార్యక్రమం భీమారం మండలం వెంకట్రావు పేట గ్రామంలో నిర్వహించారు సందర్భంగా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చలిమెడ లక్ష్మి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా పరిధిలోని వివిధ రంగాలలో సేవ కార్యక్రమాలు నిర్వహించిన 100 మందికి పైగా స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు ప్రతినిధులకు అలాగే అధికారులకు ప్రజాప్రతినిధులకు సంస్థ నిర్వాహకులు అంగడి ఆనంద్ కుమార్ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా మెమెంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్ రావు పాల్గొన్నారు...నూతన కార్యవర్గానికి సన్మానం... అనంతరం నూతనంగా ఏర్పడిన ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని లక్ష్మి నరసింహారావు, జీర్డ్స్ సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ కుమార్ మెమెంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నోముల నరసింహారెడ్డి,ఉపాధ్యక్షుడు మార్గం మహేష్,ప్రధాన కార్యదర్శి పుప్పాల రాంరెడ్డి,కార్యదర్శి నీలగిరి ప్రవీణ్ రావు ,కోశాధికారి ఎదులాపురం దయాకర్,కార్యవర్గ సభ్యులు మామిడి ఆంజనేయులు,కుందారపు ప్రభాకర్,ఎండి రఫీ,ఎండి రహీం,గోడికే సాయి కృష్ణ,బొంగొని మల్లేశం గౌడ్,చిరుమల్ల వజ్రలింగం,మరంపెల్లిసురేష్,బక్కురి నరేష్,పల్లికొండ గణేష్, పుల్లూరి దేవయ్య,వెల్మలపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12వ తేదీన నిలిచిన ప్రక్రియ ముందుకు సాగని పథకం

## నేటికీ మూడెకరాలకు మించని సాయం

## యాసంగి ముగుస్తున్నా అందని పెట్టుబడులు. ఆందోళనలో రైతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు సాయానికి బ్రేక్ పడినట్టేనని అంతా భావిస్తున్నారు. ఈనెల 12వ తేదీ వరకే రైతులకు పెట్టుబడి సాయం అందింది. ఆ తరువాత రోజు నుంచి రైతుబంధు సొమ్ము రైతుల బ్యాంకు ఖాతాలో జమకావడం లేదు. దీంతో ఉమ్మడి జిల్లా రైతులు ఎదురుచూస్తున్నారు. యాసంగి సీజన్ ముగుస్తున్నా, రైతుబంధుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం లేదు.ఎన్నికలకు ముందే రైతుబంధు సాయం రావాల్సి ఉండగా, ఎన్నికల కమిషన్ జోక్యంతో ఈ ప్రక్రియ నిలిచింది. అసెం బ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఉందని ప్రకటించింది. ప్రతిపక్షాలు, రైతుల నుంచి ఒత్తిడి వస్తుండటంతో ప్రభుత్వం డిసెంబరు 11వ తేదీ నుంచి రైతుబంధు సాయా న్ని అందజేసున్నట్టు ప్రకటించింది. కాగా, అప్పటి నుంచి రైతుబంధు నగదు జమ నత్తనడకన సాగుతోంది. ఇప్పటి వరకు మూడెకరాల రైతులకు కూడా పూర్తిమొత్తంలో సాయం అందలేదు. దీంతో యా సంగి సీజన్ ప్రారంభంలో చేతిలో పెట్టుబడి డబ్బు లేక రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు చేశారు. ఇటీవలే ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో రైతుబంధు ఇస్తామని ప్రకటించగా, 67రోజులైనా సొమ్ము అందకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారు.. . వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్

# మీ సంతకమే ఒక ఆటోగ్రాఫ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17రాయికల్ మండలం ఆలూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 10వతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు తెలంగాణ సైకాలజీ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కూర్మాచలం రఘునందన్ పదవ తరగతి ఏ విధంగా సంసిద్ధత కావాలి. దానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఎలా రూపొందించుకోవాలి అని అదేవిధంగా పరీక్షలు ఏ విధంగా రాయాలి. పరీక్షలు రాసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా పదవ తరగతి పరీక్ష రాసిన తర్వాత పై తరగతులకు వెళ్లేటప్పుడు అందరూ ఒకరిని చూసి ఒకరు అనుకరించకుండా తమ తమ నైపుణ్యం ఆధారంగా పై తరగతికి సంబంధించిన కోర్సులలో చేరాలని చెప్పడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థుల యొక్క బలాలు.... బలహీనతలు... అవకాశాలు... అవరోధాలు.... ఏలా ఎదుర్కోవాలి. నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, సంఘంలో సమాజంలో విద్యార్థుల పాత్ర అన్న మొదలైన విషయాలు చాలా చక్కగా వివరించడం జరిగింది. ఇట్టి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉదయభాస్కర్, ఉపాధ్యాయులు రాజగోపాల్, రమేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ప్లాట్ ను అక్రమంగా ఆక్రమించిన కబ్జాదారులు

## ప్లాట్ పత్రాలపై పేర్లను ఫోటోలను మార్చిన వైనం

## బహిర్గతంగానే ప్లాట్ ను కబ్జా చేశానని దళితునికి బెదిరింపులు



చింతపల్లి ఫిబ్రవరి 17 వార్త మిర్రర్ :దళితులకు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్ ను అక్రమంగా కబ్జా చేసి ప్లాటు తనదేనంటూ బహిర్గతంగా కబ్జా చేశానంటూ ప్లాట్ హక్కుదారని పక్కదారి పట్టించడం వైనం. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ లోని సర్వేనెంబర్ 256 లో ప్రభుత్వ సీలింగ్ భూమిలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం దళితులకు 22వ సంవత్సరంలో పోలేపల్లి రాంనగర్ గ్రామంలో గల సర్వే నంబరు 256 లో 143 నెంబరు గల ప్లాటును జిల్లా రాములు తండ్రి పెద్ద అచ్చయ్య కు అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేటాయించడం జరిగింది. భూసేకరణ ఫైల్ నెంబర్ ప్రకారం బి/2236/2002 సంవత్సరంలో లబ్ధిదారుడైన జిల్లా రాములు కు కేటాయించిన 143వ ప్లాటును అదే గ్రామానికి చెందిన దొంతమోని సత్తయ్య గౌడ్ అనే వ్యక్తి ప్రభుత్వం ఇచ్చినటువంటి పత్రాలపై ఫోటోలు మార్పులు చేసి సత్తయ్య గౌడ్ ఫోటోను ఆయన పేరును వైట్ మార్కర్ తో మార్పులు చేసి ఆయన ప్లాటుగా కబ్జా చేసుకునే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తుండగా అదే గ్రామానికి చెందిన మునుకుంట్ల శేఖర్ గౌడ్ తండ్రి ముత్యాలు అనే వ్యక్తి సర్వేనెంబర్ 256 లో గల 143వ ప్లాట్ ను గ్రామపంచాయతీలో ఈ సదర్ ప్లాట్ పై తీర్మానం చేసుకున్నామని ఆ ప్లాటు మునుకుంట్ల శేఖర్ గౌడ్ కబ్జా చేసుకున్నారని జిల్లా రాములతో దురుసుగా మాట్లాడడమే కాకుండా దౌర్జన్యంగా ప్లాట్ ను కబ్జా చేసుకున్నానని మాట్లాడటం జరిగింది. ఇదే విషయమై జిల్లా రాములు ప్లాటును మునుకుంట్ల శేఖర్ గౌడ్ అనే వ్యక్తి కబ్జా చేశానని బహిర్గతంగా మాట్లాడడంతో ఆ ప్లాట్ యొక్క బాధితులు వెంటనే అంబేద్కర్ సంఘం, కెవిపిఎస్ సంఘాలను ఆశ్రయించారు. పూర్తి వివరాలు తెలుసుకున్న సంఘాలు స్థానిక చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఆ ప్లాట్ పై మొదట కబ్జా చేసేందుకు ప్రయత్నించిన దొంతమోని సత్తయ్య గౌడ్, బహిర్గతంగా కబ్జా చేసిన మునుకుంట్ల శేఖర్ గౌడ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆలిండియా సమతా సైనిక్ దళ్, కెవిపిఎస్ సంఘ సభ్యులు మాట్లాడుతూ దళితుల ప్లాటును స్వాధీనం చేసుకునే కాకుండా, ఆ యొక్క ప్లాట్లు చుట్టూ కంచగా ఏర్పాటు చేసిన కడీలను కబ్జాలు చేసినటువంటి వ్యక్తులు, పత్రాలను వాటిపై ఫోటోలను మార్పిడి చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై పోలీస్ శాఖ వారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఒక దళిత కుటుంబానికి చెందిన జిల్లా రాములు ప్లాట్ ను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నటువంటి వీరి ఇరువురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు కోరారు. వీరిపై ఎటువంటి చర్యలు తీసుకొని ఎడల నల్లగొండ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, కేబిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పేరిక విజయ్ కుమార్ తెలిపారు...

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మందమర్రి ఫిబ్రవరి 17: వార్త మిర్రర్ ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 70 వ జన్మదినోత్సవం వేడుకలు టిబిజికేస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ బీఆర్ఎస్,టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో కేకు కోసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు,వార్డు అధ్యక్షులు,యువజన,విద్యార్థి విభాగం,సోషల్ మీడియా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా చండీ హోమంలో

## పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఫిబ్రవరి 17... గోకుల్ నగర్ లోని శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణం లో మహా చండి హోమం నిర్వహించారు. ఈ యొక్క హోమం కి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ప్రజలందరి పై ఉండలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీర్డ్స్ సేవా పురస్కారాలు పొందిన రాయికల్ మండలవాసులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 శనివారం రోజున జాన్స్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డేవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో " జీర్డ్స్" సేవ పురస్కార్ అవార్డ్స్ - 2024 ప్రదానోత్సవాన్ని మేడిపల్లి మండలం వెంకట్రావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మెన్ అంగడి ఆనంద్ జగిత్యాల జిల్లాలో వివిధ రంగాలలో విస్తృత సేవలు అందిస్తున్న 40 మందికి అవార్డులు ప్రధానం చేశారు. అందులో రాయికల్ పట్టణం నుండి కడకుంట్ల జగదీశ్వర్, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, బూరుగుల రాజేందర్, మొసరపు సంతోష్ మహితాపూర్ గ్రామం నుండి అజారుద్దీన్, గంగుల శ్రీనివాస్, ఆలూరు గ్రామం నుండి మెక్కొండ రాంరెడ్డి, ఎలిపెద్ది మల్లారెడ్డి, సర్సారెడ్డి లు అవార్డు తీసుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.